## కొడంగల్ తహశీల్దార్‌కు ఉత్తమ అధికారి అవార్డు

**కొడంగల్, ఆగస్టు 15 ప్రభాతవార్త** కొడంగల్ తహశీల్దార్ విజయ్‌కుమార్ ఉత్తమ తహశీల్దార్ అవార్డుతో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పరిగి ఎమ్మెల్యే టీ.రాంమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. కొడంగల్ తహశీల్దార్‌గా గతకొన్ని నెలల నుంచి విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్ ప్రజలకు సేవలు అందించడంతో ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ తహశీల్దార్ అవార్డును అందజేశారు. కాగా ఉత్తమ తహశీల్దార్‌గా విజయ్‌కుమార్ అవార్డును అందుకోవడం పట్ల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



ప్రశంసా పత్రాన్ని అందుకున్న తహశీల్దార్ విజయ్‌కుమార్

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## బెస్ట్ ఎపియంగా శివయ్యకు అవార్డు

**కోట్‌పల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త;** 78,వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకోని డీఆర్‌డిఏ నుండి వికారాబాద్ జిల్లాలో కోట్‌పల్లి బెస్ట్ ఏపీయంగా శివయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర సభాపతి వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్, తాం డూర్ శాసన సభ్యులు బుయ్యాని మనోహర్‌రెడ్డి, పరిగి శాసన సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వికారాబాద్ జిల్లా డీఆర్‌డిఏ పీడి, శ్రీనివాస్ చేతుల మీదిగా అవార్డు అందజేశారు.



# ప్రజా సమస్యలకు అత్యధిక ప్రాధాన్యం

## అభయహస్తం హామీలు నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

**వికారాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీ లను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుం చే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ప్రజల సమ స్యలు నేరుగా తెలుసుకునే విధంగా ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి పజల నుండి దరఖాస్తుల స్వీకరించి పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బం దీగా అమలు చేయడంతో పాటు, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షల పెంచి అమలు చేస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వికారా బాద్ జిల్లాలో 2,836 మంది పేదలకు చికిత్సలు చేయడం జరిగిందన్నారు. నిరుపేదలు ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచి ఈ ఒక్క సంవత్సరంలోనే 4.50 లక్షల గృహాలు నిర్మించి తలపెట్టి నట్లు ఆయన పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం కింద రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్ సరఫరాలో భాగంగా జిల్లాలో 1.20 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నా రు. గృహ జ్యోతి కార్యక్రమంలో భాగంగా 1,25,721 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణ మాఫీలో భాగంగా జిల్లాలని 1,09269 మంది రైతన్నలకు రూ.905 కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి గావించిందాన్నారు. రైతు భీమా పథకం ద్వారా 5829 మంది మరణించిన రైతు కుటుంబాలకు 291.45 కోట రూపాయలు అందించడం జరిగిందని అన్నారు. వ్యవసాయ రంగానికి వాన కాలంలో 75,437 మెట్టు ట న్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటివరకు 30,320 మెట్టి ట న్నుల ఎరు వులు సరఫరా చేయడం జరిగిందని, ఇంక ు 1563 మెట్రిక్‌టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వివిధ మరమ్మత్తుల పనులు చేపట్టేందుకు రూ.8 కోట్లు మంజూరు చేస్తూ 1062 పాఠశాలలను గుర్తించి ఇప్ప టికే 924 పాఠశాలల్లో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందులో 202 పాఠశాలల్లో అన్ని రకాల పనులు పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు అయిన కోటిపల్లి ప్రాజెక్టు స్థిరీకరించి 9,200 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రతిపాదన రూపొందించడం జరిగిందని తెలిపారు. ఉద్దం డపూరు ఎడమ ప్రధాన కాలువ 10వ కిలో మీటర్‌ల నుండి 122.3 కిలోమీటర్ వరకు 1470 కోట్ల రూపాయలతో మంజూరు చేయబడిన మలు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. పంచాయతి రాజ్ శాఖ ద్వారా వివిధ పథకాల కింద 6974 పనులకు గాను రూ.833.22 కోట్లు మం జూరు కాగా, ఇప్పటివరకు 4125 పనులు 277 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తిచేయడం జరిగిందని మిగతా మలన్నీ పురోగతిలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు వీలుగా రె న్యువల్ చేయడానికి 270 కోట్ల రూపాయలను మంజూరు చేసి 106 పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. సింగిల్ లైన్ నుండి డబుల్ లైన్ రహదా రులు వెడల్పు చేసేందుకు 7 పనులకు గాను రూ.150 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కింద రూ.996.36 కోట్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. వీటి ద్వారా నర్సింగ్, ఫిజియోథెరపీ, పశు వైద్య కళాశాలల ఏర్పాటు తోపాటు బ్రిడ్జిలు, వ్యవస్థకు సంపాదించిన సమీకృత భవన నిర్మాణం, అతిథి గృహాల నిర్మాణాలు చేపట్టడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. అనంతగిరి పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో స్వదేశీ దర్శన్ పథకంలో రూ.110 కోట్లు మంజూరు చేయ డం జరిగిందని, ఇందులో భాగంగా కోట్‌పల్లి, సర్పన్‌పల్లి ప్రాజెక్టులు, బుగ్గ రామేశ్వరం ఆలయాలు పర్యాటక ప్రాం తాలుగా అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. మున్సి పల్ పరిధిలోని మహిళా సంఘాలకు 18.75 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, గ్రామీణ మహిళా సంఘాలకు 52 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు స్పీకర్ అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యా ర్థిని విద్యార్థులకు నగదు పారితోషికాన్ని స్పీకర్ అంద జేశారు. పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ పత్రాల ను, ఉత్తమ సేవలందించిన అధికారులకు, సిబ్బందికి స్పీకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి, బి.మనోహర్‌రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



కలెక్టరేట్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి, పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిసిపి కోటిరెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఎఒ రాంమోహన్

### జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

జిల్లా అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తూ, మేడ్చల్ జిల్లాను దేశంలోనే ముందంజలో నిలపటానికి కృషి చేద్దామని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేం దర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరి కలెక్టరేట్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేం దర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన ప్రజాపాలన ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటానికి కృషి జరుగుతుందన్నారు. అభయ హస్తంలో భాగంగ మహాలక్ష్మి పథకం ద్వారా 500రూ పాయల రాయితీ వంట గ్యాస్ సిలిండర్‌ను సరఫరా చేస్తూ జిల్లాలో అర్హులైన 74వేల457మంది లబ్దిదారులకు ఇప్పటి వరకు లక్ష72వేల 393సిలిండర్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. యాసంగిలో రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 12వరిధాన్యం కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేసి ఒక లక్షా 471క్వింటాళ్ల ధాన్యంను కొనుగోలు చేసి 30కోట్ల 94లక్షల రూపాయలు 2వేల 554మంది రైతులకు బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు ఆయన తెలిపారు. గృహజ్యోతి కింద జిల్లాలో అర్హులైన 2లక్షల 33వేల515మంది లబ్దిదారులకు 200యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 12కోట్ల రూపా యలతో మౌళికవసతులు విద్యుత్, త్రాగునీరు, మరుగు దొడ్ల పనులు చేపట్టటం జరిగిందన్నారు. రైతులకు 2లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ చేయటం జరుగుతుం దన్నారు. రెండు విడతల్లో 17.81కోట్ల రూపాయలు పంట రుణాలను మాఫీ చేసి 3,094మంది రైతులకు లబ్ది చేకూరిందన్నారు. యువతలో నైపుణ్యాల అభివృద్ధిచేసే ఉద్దేశంతో మన జిల్లాలో టాటా కంపెనీ వారి సౌజన్యంతో జిల్లాలోని ఐటిఐలు అల్వాల్, మేడ్చల్, శామీర్‌పేట ను ఎంపిక చేసి అనుగుణంగ నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి లక్ష్యాన్ని చేరటానికి కృషి జరుగుతుందన్నారు. మేడిపల్లి, దూలపల్లి, కండ్లకోయ, నారపల్లిలో అటవీ బ్లాకులు, నాగారం లో పట్టణ ఉద్యానవనం అభివృద్ధి చేశామ ని ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 5నుంచి 9వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించి పరిశు భ్రత, పారిశుద్యం, మొక్కలు నాటి పచ్చదనంను పెంచటా నికి కృషి జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధి అందరు చేయూత నివ్వాలని అని అన్నారు. ఈ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అందరిని ఆకట్టు కోవటంతో ఆయన వారిని అభినందించి మోమెం టోలను అందజేశారు. వ్యవసాయ, విద్యుత్, డిఆర్‌డిఎ వారు స్టాల్ ఏర్పాటు చేసి ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా మహిళా సంఘానికి ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి చెక్కుల ను అందజే శారు. వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసపత్రాలను దీనిలో అంద జేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు రాధికగుప్త, విజయేందర్‌రెడ్డి, మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంద్రాగస్టున ఉద్యోగులకు అవార్డులు

### శ్రీకాంత్‌కు ఉత్తమ ఎంపిడివో అవార్డు



**తలకొండపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త** 78 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి ఎంపి డివో శ్రీకాంత్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ చేతులమీదుగా ఉత్తమ ఎంపిడి వో అవార్డు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో మరియుస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా చంద్రమౌళి



**కుల్కచర్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త** వికారాబాద్ జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా అంతరం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వేపూరి చంద్రమౌళి అవార్డు అందు కున్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తమతమ విధుల్లో అత్యం త ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు అందజేశారు. అవార్డును తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేతులమీదుగా అవార్డు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

### సిఐ రాఘవేందర్ రెడ్డికి ఉత్తమ అవార్డు

**ఆదిభట్ల ఆగస్టు15, ప్రభాతావర్త :** కొంగరకలాన్ కలెక్టరేట్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టర్ శశాంక ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఉత్తమ అధికారిగా ఆదిభట్ల సిఐ రాఘవేందర్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. గత కొంత కాలంగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాఘవేందర్ రెడ్డికి ఉత్తమ అధికారి అవార్డు లభించడం జరిగింది. ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించినప్పటి నుండి ప్రజలందరికి అందుబాటులో ఉంటూ సమస్యలతో వచ్చిన ప్రతి ఒక్కరితో సానుకూలంగా వ్యవహరించే వ్యక్తిగా పేరుగాంచాడు. ఏ సమయంలోనైనా సమస్య ఉందని తెలిస్తే నిముషాలలో సంఘటన స్థలానికి చేరుకునే వారిలో ఇప్పుడు ముందుండే సిఐగా పేరుగాంచాడు. ఉత్తమ సేవలు అందించడంలో తనకు తానే సాటి అని మరోసారి నిరూపించుకున్నాడు. ఉత్తమ అధికారి సర్టిఫికెట్‌ను జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా బహుకరించడం జరిగింది.

### వైష్ణవికి వ్యాసరచనలో జిల్లా స్థాయి అవార్డు



స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిలనుండి అవార్డును అందుకుంటున్న కంకల్ విద్యార్థిని వైష్ణవి

**పూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** 78వ స్వాతతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంపై జిల్లా స్థాయి లో విద్యార్థులకు నిర్వహించిన ఎస్సే రైటింగ్ పోటీల్లో పూడూరు మండలం కంకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వైష్ణవి జిల్లాస్థాయి అవార్డును అందుకున్నారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహ న్‌రెడ్డిలు వైష్ణవికి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### అవార్డులు అందుకున్న ఉత్తమ అధికారులు



ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపిడివో నరేందర్ రెడ్డి, సెక్రటరీ తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ

**యాచారం ఆగస్టు15, ప్రభాతవార్త :** ఉత్తమ అధికారులుగా యాచారం నుండి ఎంపిడివో నరేందర్, సెక్రటరీ తిరుపతి, సీని యర్ అసిస్టెంట్ కృష్ణలుఎన్నికయ్యారు. గురువారం 78 స్వా తంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులను యాచా రం ఎంపిడివో కార్యాలయం నుంచి ముగ్గురు అందుకున్నారు.



మాడ్గుల మండలంలోని ఇర్విన్ వ్యవసాయ విస్తరణ అధికారిగా సేవలు అదిందిస్తున్న జోష్నకు ఉత్తమ సేవ పురస్కారం లభించింది. కలెక్టర్ శశాంక చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

**రంగారెడ్డి ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు15, ప్రభాతవార్త:** పమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అటహాసంగా జరిగాయి. జిల్లా యంత్రంగం విస్తృత స్థాయిలో ఏర్పటు చేసింది. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేది కను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పరిశ్రమలు, గ్రామీణాభివృది, వ్యవసాయం, ఉద్యానవన, పౌరసరఫరాలు, విద్యుత్‌శాఖ సంబంధించిన ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహుకరించారు. ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదా రులకు అందజేశారు. వేడుకల సందర్భంగా విద్యార్థు చేసిన సాంస్కృతాక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ కార్యాక్రమంలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ శాంశక, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మహేశ్వరం డిసిపి సునీ తరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, ఎఒ సునీల్, ప్రజాప్రతిసిధులు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతూన్న ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి



మహ్మద్ షాహెద్‌కు నగదు బహుమతి

**పెద్దేముల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** పెద్దేముల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మహ్మద్ షాహెద్ వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. తెలంగాణ అసెంబ్లి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ చేతుల మీదుగా నగదు బహుమతిని అందుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో ఈ నెల 13న సుమారు 11 ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం అనే అంశంపై 8,9,10 తరగతి విద్యార్థులకునిర్వహించిన వ్యాస రచన పోటీలలో 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న మహ్మద్ షాహెద్ ఉత్తమ ప్రతిభను కనబరిచి మొదటి స్థానంలో నిలిచారు.

### శ్రీశైలంకు వికారాబాద్ జిల్లా స్థాయి అవార్డు

**ప్రధానం, కోట్‌పల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త;** 78, వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం నాడు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జెండా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛదనం, పచ్చదనం, అనే అంశంపై కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన గుట్టమిది శ్రీశైలం, వికారాబాద్ జిల్లా స్థాయి అవార్డును తెలంగాణ రాష్ట్ర సభాపతి వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదిగా అవార్డు అందుకున్నారు,





పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్‌ను అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

## పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త** పట్టణ పరిశుభ్ర తలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మం జుల రమేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య సేవకులకు యూని ఫామ్ దస్తులు మరియు ఇతర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్పీకర్‌తోపాటు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి హాజరయా ్యరు. ఈ సందర్భంగా స్పీకర్ చేతుల మీదుగా వికారాబాద్ మున్సిపల్ పారి శుధ ్య కార్మికులకు యూనిఫామ్ దస్తులు తదితర సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సుధాకర్‌రెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్‌చిగుళ్లపల్లి రమేష్ కుమార్ మాజీ జెడ్పిటిసి జాకీర్ అహ్మద్ పాల్గొన్నారు.

### షాబాద్ ఎపివో వీరాసింగ్‌కు ఉత్తమ సేవా అవార్డు

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** తమ విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఏపీవో వీరాసింగ్‌కు గురువారం జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, మల్‌రెడ్డి రంగారెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నాడు.



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఏపీవో



స్వాతంత్ర సమరయోధులను సన్మానిస్తున్న దామోదర్ రాజనర్సింహా

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి**

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** సంగారెడ్డిలోని పోలీస్ పెరేడ్ మైదానంలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యా హ్నం వరకు మైదానంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా శకటాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీక రించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి, కలెక్టర్, ఎస్పిలు ఆసక్తిగా తిలకించారు. ఆయా రంగాల్లో ప్రతిభ చాటిన, సేవలు అందిస్తున్న వారికి అవార్డు, ప్రశంసా పత్రాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు మంత్రి, కలెక్టర్ బహు మతులు అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల మౌలిక వసతుల చైర్మన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి, అదనపు కలెక్టరులు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, స్వాతంత్ర సమరమోధులు, పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో...**

జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి జాతీయ జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ సంజీవరావు, ఎఆర్ డిఎస్‌పి ఎ నరేందర్, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ రమేష్, కంట్రోల్‌రూం ఇన్స్‌పెక్టర్ రవీందర్‌రెడ్డి, యస్‌బి ఇన్స్‌పెక్టర్ విజయ్‌కృష్ణ, ఆర్‌ఐలు రాజశేఖర్‌రెడ్డి, రామరావు, అన్మిరెడ్డి, యస్‌బి, డిసిఆర్‌బి యస్‌ఐలు, డిపిఒసూపరిండెంట్ అశోక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తమ సేవ పథకాలు...**

యస్‌బి ఎస్సై జి యాదవరెడ్డి, ఆర్‌ఎస్‌ఐ ఖధీరుద్దీన్, సంజీవరెడ్డి, ఎఎస్‌ఐ ఊడి నజీర్, హెడ్‌కానిస్టేబుల్ ఐటి సెల్, బి విజయ్ కుమార్‌లు ఉత్తమ సేవ పథకాలు అందుకున్నారు. పటాన్‌చెరు ఎస్‌ఐ అభిమాన్‌సింగ్, ఆర్‌ఎస్‌ఐ సలాం, ఎఎస్‌ఐ జగదీష్, వేణు గోపాల్, టి లక్ష్మారెడ్డి, ఎర్ ఎస్‌ఐ నాగార్జున, హెడ్ కానిస్టేబుల్ ఎన్ గోపాల్, ప్రేమ్ కుమార్, శివకుమార్, షేక్‌ముక్తార్‌లు సేవా పథకాలను అందుకున్నారు.

**బిజెపి కార్యాలయంలో...**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కౌన్సిలర్లు రాజేశ్వర్ రావు దేశ్‌పాండే వెంకట్ నరసింహారెడ్డి, పోచారం రాములు, మాణిక్‌రావు, రాజశేఖర్‌రెడ్డి, మందుల నాగరాజ్, కసిని వాసు, డాక్టర్ రాజగౌడ్, మీనా గౌడ్, ద్వారకా రవి, పాపయ్య, పుల్లం గాంరి సురేందర్, సదానంద చారి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లన్న, సాయిరెడ్డి, నరేష్ దేశ్‌పాండే, రణధీర్ రెడ్డి, సతీష్, తేజస్వినీ, లక్ష్మీ, సుబ్బలక్ష్మీ, సాయి, చిచ్చప్పు, గోవింద్, బాబా చారి తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అవార్డు అందుకున్న పట్టణ సిఐ శివలింగం

**జహీరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిలో నిర్వహించిన వేడుకల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా ప్రశంసా పత్రాలను అందచేశారు. ఆర్‌డిఓ రాజు, పట్టణ సిఐ శివలింగంలు మంత్రి దామోదర్ రాజ నర్సింహా చేతుల మీదుగా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమక్షంలో ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

**మాసాయిపేట తహశీల్దార్‌కు ఉత్తమ సేవా అవార్డు**

**వెల్దుర్తి, ఆగస్టు15 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మాసాయిపేట తహశీల్దార్ జ్ఞానజ్యోతి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకాన్ని అందుకున్నారు. మండలంలో పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని, స్థానిక సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలిచారని అన్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న తహశీల్దార్ జ్ఞానజ్యోతి తన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

### కొల్చారం మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**కొల్చారం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని, వారు చిరస్మరణీయులని కొల్చారం తహశీల్దార్ గాఫర్ మియా, ఇన్‌ఛార్జి ఎంపీడీవో కృష్ణవేణిలు అన్నారు. గురువారం కొల్చారం మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. వేడుకల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు యువజన సంఘాలు, కుల సంఘాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కొల్చారం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ మహమ్మద్ గౌస్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ హమమ్మద్ గాఫర్ మియా, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి ఎంపీడీవో కృష్ణవేణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యులు రమేష్ నాయక్, వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, మండల వనరుల కేంద్రం వద్ద ఇన్‌ఛార్జి ఎంపీడీవో కృష్ణవేణి, ఐకేపీ కార్యాలయం వద్ద మహిళా సంఘాల అ ధ్యక్షురాలు శ్వేత, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ ధరణి, సబ్ స్టేషన్ వద్ద ఏఈ హైమద్ అలీ, అప్పాజిపల్లి గ్రామ పంచాయితీ వద్ద స్పెషల్ ఆఫీసర్ విఠల్ నాయక్, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ ఉమా, వెటర్నరీ హాస్పిటల్ వద్ద డాక్టర్ వీరేశం, ఆయా పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు, కొల్చారం గ్రామ పంచాయితీ వద్ద గ్రామ కార్యదర్శి అంజయ్య, సహకార సంఘం వద్ద చైర్మన్ నాగురి మనోహర్, సంఘమినరత యుజవన సంఘం వద్ద సిరిమామిడి కావేష్ చారి, ఛత్రపతి యువజన సంఘం వద్ద దీక్షిత్‌గౌడ్, ముదిరాజ్ సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షులు ఆశన్నగారి అంజయ్యలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

### అన్నారం సర్వే నెంబర్ 261 అక్రమాలను ఆపండి

**గుమ్మడిదల, ఆగస్టు15 ప్రభాతవార్త:** అన్నారం గ్రామ తాజా మాజీ వార్డు సభ్యులు నరహరి గురువారం అన్నారంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 261 ప్రభుత్వ భూమి కేసీఆర్ కాలనీలో గత పంచాయితీ కార్యదర్శి తాజా మాజీ వార్డు సభ్యుడు అక్రమంగా 5 ఇంటి నెంబర్లను జారీ చేసుకోవడంపై పంచాయితీ కార్యదర్శి సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. కబ్జాలో లేకుండా ఇంటి నెంబర్లు జారీ చేసుకోవడం ఎందుకని ధ్వజమెత్తారు. అలాగే గత ఎనిమిది నెలలుగా ఆరోపణలు ఎదుర్కుంటున్న వ్యక్తి నేటి వరకు ఎందుకు స్పందించలేదని, అక్రమాలకు పాల్పడిన వ్యక్తి ఇంటి నెంబర్ ప్లేట్లను ఎలా స్వీకరించారని ప్రశ్నించారు. ఇంటి నెంబర్ల ఆధారంగానే రిజిస్ట్రేషన్‌కు పాల్పడుతున్నట్లు, విక్రయాలకు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రజల ఓట్లతో ప్రజాప్రతి నిధిగా ఎన్నికైన వ్యక్తి నేడు ఆ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికే ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్, పంచాయితీ అధికారులు స్పందించి అక్రమంగా జారీ చేసిన ఇంటి నెంబర్లను తక్షణమే తొలగించాలని కోరారు. అలాగే త్వరలో అన్నారం 261 సర్వే నెంబర్ భూమి విషయమై స్పష్టత తీసుకు వచ్చి రైతులకు పట్టాలు ఇచ్చి కొన్ని ఏళ్ల సమస్యను తీర్చాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, దర్గా శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గంజాయిని నూనెగా మార్పు

**-తేనెలా కనిపించే గంజాయి నూనె**

**-1కిలో నూనె 40 కేజీల గంజాయికి సమానం**

**-విస్తృత తనిఖీలలో వీడ్ ఆయిల్ పట్టివేత**

**హైదరాబాద్, ఆగస్టు15, ప్రభాతవార్త:** నగరంలో గంజాయి వంటి మత్తు పదార్థాలపై ఎక్సైజ్ అధికారులు, పోలీసులు ఉక్కు పాదం మోపినా స్మగ్లర్లు మాత్రం ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుని విరివిగా విక్రయాలు కొనసాగిస్తున్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న గంజాయి వినియోగంతో, విక్రయాలకి స్మగ్లర్లు కొత్తదారులు వెతుక్కుంటున్నారు. ఇప్పటికే ఆపరేషన్ ధూల్‌పేటని అమలు పరిచి రేయింబవళ్ళు తేడా లేకుండా పాత బస్తీలో ప్రత్యేక పోలీసు బృందాలు వరుస దాడులు చేశారు. తెలంగాణని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చూసేందుకు బృందాలుగా విడిపోయి విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఎంత కృషి చేస్తున్నా గానీ గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని చాక్లెట్లుగా, సిగరెట్లుగా, పొడులుగా వివిధ రూపాల్లో మార్చి విక్రయిస్తున్నారు. ఈ పద్ధతులను పోలీసులు గుర్తించేయడంతో, స్మగ్లర్లు కొత్త పంథా అనుసరిస్తున్నారు. పలువురు అక్రమ వ్యాపారులు గంజాయిని నూనె రూపంలో (హ్యాష్ ఆయిల్) విక్రయానికి తెరతీసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఎండు గంజాయి ఆకులను విక్రయించే పాత పద్ధతిని పక్కన పెట్టిన స్మగ్లర్లు., గంజాయి పూలు, ఓపియం ఫలాల నుంచి తీసిన వీడ్ ఆయిల్‌ని తేనె సీసాల్లో పెట్టి ఎవరికీ అనుమానం రాకుండా అమ్ముతున్నారు. చూడడానికి అచ్చం తేనెలాగ కనిపించే గంజాయి నూనెని ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్, అఱకు ప్రాంతాల నుంచి అధిక మొత్తంలో సరఫరా చేస్తున్నట్లు సమాచారం. గాజు సీసాల్లోనూ, చిన్నపాటి ప్లాస్టిక్ డబ్బాల్లో



నూ పోసి అమ్ముతున్న గంజాయి నూనెను ఎవరూ గుర్తు పట్టకపోవడంతో చాలా కాలం స్మగ్లర్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగింది. అయితే పోలీసు బృందాల రంగ ప్రవేశంతో గంజాయి నూనె గుట్టు రట్టయింది.

**కోట్లలో అక్రమార్జనకి ఆస్కారం:**

గంజాయి నూనె ధర చూస్తే కళ్ళు భైర్లు కమ్ముతాయని అధికారులు చెబుతున్నారు. కోట్లలో అమ్ముడుపోయే గంజాయి నూనె అక్రమ మార్కెట్‌లో ఒక గ్రాము రూ.500 పలుకుతుందంటున్నారు. ఒక కిలో గంజాయి నూనె తీయడానికి దాదాపు 40 కేజీల గంజాయిని ఉపయోగిస్తారని తెలిపారు. అధిక మొత్తంలో డబ్బు చెల్లించి కొనుగోలు చేసే వాడకందారులు గంజాయి నూనెని తంబాకుతో మిళితం చేసి సిగరెట్లలో నింపి పొగ పీలుస్తారు. అదే విధంగా హుక్కా చిమ్నీలో కూడా గంజాయి నూనెని నింపి పొగ పీలుస్తారు. పబ్బు కల్చర్ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో హుక్కా రూపంలో గంజాయి వాడకం అధికమైంది. ఇటీవలె రాచకొండ పోలీసులకు పట్టుబడిన 13 కిలోల గంజాయి నూనె కోసం సుమారు 560 కిలోల గంజాయిని వినియోగించినట్లు ఎస్‌ఓటీ పోలీసులు పేర్కొన్నారు. పట్టుబడిన సరుకు విలువ మార్కెట్లో దాదాపు రూ.11కోట్ల వరకూ ఉంటుందని చెప్పారు. గంజాయి నూనెని ఆంధ్రప్రదేశ్, ఒడిశా ప్రాంతాల నుంచి సేకరించి బెంగుళూరులోని కొనుగోలుదారులను హైదరాబాద్ రప్పించి విక్రయిస్తుంటారని పేర్కొన్నారు. అలాగే అఱకు నుంచి స్మగ్లింగ్ చేసిన గంజాయి నూనెని నాంపల్లి ప్రాంతంలో పట్టుకున్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు. అఱకు ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు 1.5200 కిలోల గంజాయి నూనె తరలించిన సమాచారం రావడంతో దాడులు నిర్వహించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు నిందితులను అరెస్ట్ చేశారు. సులువుగా ధనార్జన చేయవచ్చనే దురాశతో కొందరు యువకులు ఈ రొంపిలోకి దిగి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పోలీసులు చెబుతున్నారు.

## త్రివర్ణ పతాకం రెపరెపలు

**హైదరాబాద్, ఆగస్టు 15 ప్రభాతవార్త**

సాతంత్ర్య వేడుకల వేళ వీధి వీధినా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. నల్లకుంట డివిజన్ పరిధిలోని నర్సింహాబస్తీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, నల్లకుంట డివిజన్ కాంటెస్‌స్టెడ్ అభ్యర్థి ఎ.జ్యోతి యాదగిరిగౌడ్‌లు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు పటేల్, సాయి కిరణ్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.
ఎగురవేశారు. బల్దియాలో మేయర్ విజయలక్ష్మీ, కమిషనర్ అమ్రపాలి, కలెక్టరేట్‌లో అనుదీప్ దురిశెట్టి, జలమండలి కార్యాలయంలో ఎండీ అశోక్‌రెడ్డి, మెట్రో భవన్ కార్యాలయంలో సంస్థ ఎండి ఎన్‌విఎస్‌రెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించి పంద్రాగస్టు సంబరాలను వేడుకగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతోపాటు, కాలనీ, బస్తీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న పెద్ద అన్న తేడా లేకుండా జాతీయ జెండాను చేతబూని దేశం విషయంలో అంతా ఒక్కటే అని చాటారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార వాణిజ్య సంస్థల భవనాలు, ప్రధాన రహదారులు, కూడళ్ల విద్యుద్దీపాలతో త్రివర్ణాలు ఆకట్టుకున్నాయి. యువకులు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు. విద్యాసంస్థలు అట్టహాసంగా వేడుకలు నిర్వహించారు. క్రీడా, ఇతరత్రా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## మహనీయుల త్యాగాలు మరువలేనివి

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్**



**అత్తాపూర్ ఆగస్టు15, ప్రభాతవార్త :** స్వాతంత్ర పోరాటంలో మహనీయుల త్యాగాలు మరువలేనివని రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఇడెర్ ఎంక్లేవ్, ప్రావిడెంట్ అశోక్ విహార్ కాలనీలలో రాజేంద్రనగర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...మహనియుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. వారి త్యాగల ఫలితమే నేటి భారతదేశమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**నిజాంపేట (ఖేడ్), ఆగస్టు 15ప్రభాతవార్త:** నిజాంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. గురు వారం సాయంత్రం స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. యాదగిరి గుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నారాయణఖేడ్‌కు వస్తుండ గా నిజాంపేట మండలం దర్గా వద్దకు రాగానే ఇద్దరు బైకుపై వెళుతున్న క్రమంలో రోడ్డున ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పెద్దశంకర పేటకు చెందిన విలాస్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి కూడా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

### ఖైరతాబాద్ తహసీల్దార్‌కు ఉత్తమ పురస్కారం

**పంజగుట్ట, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** ఖైరతాబాద్ మండల తాసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్‌కు హైదరా బాద్ కలెక్టర్ ఉత్తమ పురస్కారం అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నిర్వహించిన కార్యక్రమంలో నగరంలో మండల కార్యా లయాన్ని నిబంధనలకు అనుగుణంగా, ప్రజలకు చేరువగా, పరి శుభ్రంగా, గ్రీనరీ ఉండేవిధంగా చూసుకున్నందుకు గాను, ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించినందుకు గాను నగరంలోనే ప్రథమ స్థానం సాధించిందని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దుర శెట్టి మహ్మద్ నయీముద్దీన్ ను అభినందించి పురస్కారం అందజే శారు. హైదరాబాద్ జిల్లాలో 110 కి 85 శాతం ఫలితాలు సాధించిన మండల కేంద్రంగా ఖైరతాబాద్‌ను కలెక్టర్ ప్రశంశించారు.

### వైద్యులకు నిమ్స్ డైరెక్టర్ పురస్కారాలు ప్రధానం

**పంజగుట్ట, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** నిమ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నిమ్స్ సంచాలకులు నగరి బీరప్ప, నిమ్స్ వైద్యులు, సిబ్బందితో కలసి జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరక్టర్ బీరప్ప మాట్లాడుతూఎంతోమంది వమానుభావులు స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించారని, మన రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. నిమ్స్ సాధించిన ప్రగతి గురిం చి నిమ్స్‌కు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు గురించి వివరిస్తూ ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ సూపరిండెంట్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లిజా రాజశేఖర్, ఈ ఆర్, శాంతి, సాయిసతీష్, గంగాధర్, లక్ష్మీభాస్కర్, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిమ్స్‌లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి నిమ్స్ డైరక్టర్ బీరప్ప పురస్కా రాలు ప్రధానం చేశారు. రోగుల సంక్షేమం కోసం కష్టపడిన వారికి ఎప్ప టికీ గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

### చిన్నారులకు బహుమతులు అందజేత

**కంటోన్మెంట్, ఆగస్టు15 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని 5వ వార్డులోని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త ఎగరవేశారు. అదే విధంగా కాకగూడలోని క్లారా స్కూల్‌లో నిర్వహించిన సాంస్కృతిక వేడుకల్లో ఆయన పాల్గొని చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు.

### మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

**ఉప్పల్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేముల రాధిక శిష్య బృందంచే కూడిపూడి నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతాలు, కూచిపూడి సాంప్రదాయ అంశాలతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. దేశం మనదే, వందేమాతరం, దశావతారం, రామా యణ శబ్దం, బాలగోపాలా తరంగం, కొండలలో నెలకొన్న, అన్ని మంత్రాలు, సిద్ధి వినాయక తదితర అంశాలను కళాకారులు సాత్వి క, రితిక, తాన్విక, వర్ణిక, శిరీష, సహస్ర, దివ్య, రిధి, సాయి శర ణ్య, మోక్షిత తదితరులు ప్రదర్శించి మెప్పించారు. గురువారం సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

## నరేంద్రమోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం

**-ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**-బిజెపిలో చేరిన వివిధ పార్టీల నేతలు**



**అత్తాపూర్ ఆగస్టు15, ప్రభాతవార్త :** నరేంద్రమోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని భావించి వివిధ పార్టీల నాయకులు బిజెపిలో చేరుతున్నారని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ, ఉప్పర్‌పల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు పెద్దసంఖ్యలో రాజేంద్రనగర్ బిజెపి నేత బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ....బిజెపి బలోపేతం కోసం బాల్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనియమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై నార్సింగీ మున్సిపాలిటీలోని యువకులు పెద్దఎత్తున బిజెపి చేరుతున్నారని రాబోయే మున్సిపల్ ఎలక్షన్‌లో నార్సింగ్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎంపి ఎలక్షన్లలో బిజెపికి మద్దతు పలికి ఓటు వేసిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో చేరి వారిలో పతి జైదీప్ రాజ్, పతి కవి రాజ్, విజయ్ వర్ధన్, సురేష్ కుమార్ యాదవ్, నాగరాజు, క్రాంతి కుమార్, నవీన్ కుమార్, రామ్ పవన్, ఉదయ్ చారి, శ్రీకాంత్ గౌడ్ లు ఉన్నారు.

## దేశానికి సేవ చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

**-రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు**



రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయం జాతీయ జెండాను ఎగురవేస్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు

**నేరెడ్‌మెట్, ఆగస్టు15ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు దేశ సేవకు పునరంకితం కావాలని రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమీషనరేట్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే నేడు మనం ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరుగుతందన్నారు. పోలీసులు, శాంతి భద్రతల్లో, దేశ సమగ్రత, ప్రజా సేవలో అంకితమవ్వాలని సూచించారు. ఆర్ధరాత్రి సమయంలో మహిళలు ఒంటరిగా తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్రమని అన్నారు. కార్యక్రమంలో అడ్మిన్ డీసిపి ఇందిర, డీసిపి అడ్మిన్ క్రైమ్ అరవింద్ బాబు, ఏసిపిలు, సీఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.
**శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బుగ్గ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి గ్యారల రమేష్‌ల ఆధ్వర్యంలో సంక్షేమ సంఘం భవనం ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉపేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు ఇస్తారి, జగదీష్ చారి, వెంకన్నగౌడ్, కోశాధికారి సుభాష్ గుప్తా, ఉపాధ్యక్షులు రొయ్యల క్రిష్ణ, నరేంద్ర చారి, సహాయ కార్యదర్శి వెంకటేష్ శ్యామల, ధన్‌రాజ్, మహేష్, ప్రచార కార్యదర్శులు సోమేష్, శ్రీను, కార్యవర్గ సభ్యులు వగ్గు సత్తయ్య, వగ్గు మల్లేష్, సత్య నారాయణ, వెంకటేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.
**వంశరాజ్ సంక్షేమ సంఘం భవనం వద్ద..** తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయం వద్ద 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ అధ్యక్షులు మల్లేష్ వంశరాజ్ జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పౌరులు దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బాలనరసింహ్మా, శ్యామల శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



భజరంగ్ సేనా ఆధ్వర్యంలో గోషామహల్ నియోజకవర్గంలో త్రిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త గౌలిగొడ రామమందిరంలో ప్రత్యేక పూజలు చేసి తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో రంజనీ శ్రీరామోజ్, ఎర్రం శ్రీనివాస్, సునీల్ అగర్వాల్, మనోజ్, నరేష్, అరుణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### అర్ధరాత్రి వరకు హోటళ్ళు తెరిస్తే జైలుశిక్ష

**హైదరాబాద్, ఆగస్టు15, ప్రభాతవార్త:** నగరంలోని అర్ధరాత్రి వరకూ హోటళ్ళు తెరిచి ఉంచినందుకు ఇద్దరు వ్యాపారులకు జైలుశిక్ష వేసింది ధర్మాసనం. వివరాల్లోకి వెళ్తే, మెహదీపట్నం ఎల్ఐసీ కాలనీలో మండీ టౌన్ హోటల్‌ను, ఆసిఫ్ నగర్‌లో ఉన్న ఫ్రెండ్స్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచడంతో వాటి నిర్వాహకులు మహమ్మద్ ఇర్ఫాన్(19), మహ్మద్ ముజీబ్(32)లను అరెస్ట్ చేసిన పోలీసులు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. ఇద్దరు వ్యాపారులకూ 14 రోజుల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి డీసీ ఉమాపతిరావు తీర్పునిచ్చారు. దాంతో పోలీసులు వారిద్దరినీ రిమాండుకు తరలించారు.

### షాపింగ్‌మాల్స్‌లో స్పై కెమేరాల తొలగింపు

**హైదరాబాద్, ఆగస్టు15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా మహిళలు, చిన్నపిల్లల భద్రత కోసం నగరంలోని పలు షాపింగ్ మాల్స్‌లో రహస్య స్పై కెమేరాలకై గురువారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు హైదరాబాద్ పోలీసు శాఖ అధికారులు. నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం గౌడ్‌ల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొనగా ఈ తనిఖీలు జరిగాయి. వివరాల్లోకి వెళ్తే, నగరంలోని వివిధ షాపింగ్ మాల్స్‌లో రహస్యంగా అమర్చిన స్పై కెమేరాలను వెలికి తీయడానికి విస్తృత తనిఖీలు నిర్వహించారు అధికారులు. అందులో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో మహిళా నిపుణులు చురుగ్గా పాల్గొన్నారు. షాపింగ్ మాల్స్‌లోని బట్టల దుకాణాల్లో డ్రెస్ చెయింజింగ్ గదులతో పాటు, శౌచాలయాలు, వివిధ కంపార్ట్‌మెంట్లలో గల గోడలతో పాటు అణువణువూ గాలించారు. రహస్య కెమేరాలు లేవని నిర్ధారణకు వచ్చేవరకూ క్షుణ్ణంగా పరిశీలించారు. గతంలో పలువురు నిందితులు డ్రస్ ట్రైల్ రూమ్‌లలో గోడకి బిగించిన స్క్రూల పరిణామంలో చిన్న చిన్న కెమేరాలు అమర్చి, మహిళా కస్టమర్ల అస్లీల వీడియోలు సేకరించిన ఘటనలు లేకపోలేదు. వాటిని పరిగణలోకి తీసుకుని ఈ గాలింపు చర్యలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒకసారి తనిఖీలు అయిపోయిన కాసేపటికి అకస్మాత్తుగా దాడులు చేసి స్పై కెమేరాలు పట్టుకున్న దాఖలాలను గుర్తు చేశారు. మహిళలకు భద్రతా దృష్ట్యా స్పై కెమేరాల గురించి కూడా వివిధ కళాశాలల్లో అవగాహనా సదస్సులు నిర్వహించాలని అధికారులు పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న మాల్స్‌లోని తనిఖీల అనంతరం, అధికారులు డాన్స్, ఫ్లాష్‌మాబ్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎందరో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**అత్తాపూర్ ఆగస్టు15, ప్రభాతవార్త :** దేశ ప్రజలు ఆనందంతో పాటు, బాధ్యతతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి బిజెపి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...చాలా దేశాలకి స్వాతంత్ర్యం వచ్చాక శాంతి నెలకొందని కాని భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా అశాంతి సవాళ్లు ఉంటూనే ఉన్నాయని అన్నారు. వీటిని అధికమించటానికి ప్రజలంతా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో బాధ్యతతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విట్టల్, శ్రీను ముదిరాజ్, గోనే శ్రీకాంత్ రెడ్డి, పుస్తకాల నర్సింగ్ రావు, అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి, సప్పు, పవన్, అజయ్, కాంత్ సాగర్ రెడ్డి, గోనే మోహన్ రెడ్డి, కర్ణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలి

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**అత్తాపూర్ ఆగస్టు15, ప్రభాతవార్త :** యువత మహనీయుల పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆయా కాలనీలలో 78వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఎందరో మహానుభావులు పోరాటాలు చేసి దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టారని మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యతని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఆయా కాలనీవాసులు, పాల్గొన్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డికి విజన్ లేదు

### సిఎంగా కేసీఆర్‌ను చూడాలని ప్రజల కోరిక

### టిఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి

**శంషాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త** సిఎం రేవంత్‌రెడ్డికి విజన్‌లేదని 8 నెలల కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు తిగిరి కేసీఆర్‌ను సిఎంగా చూడాలనుకుంటున్నారని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. గురువారం శంషాబాద్‌లోని రంగారెడ్డి జల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడూ కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని అసలు సిఎంకు ముందు చూపు లేదని ఆరోపించారు. 8 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసిఆర్ హయాంలో ప్రకటించిన ఉద్యోగాలు తప్ప కొత్తగా ఒక ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని అన్నారు. రాబయే ఎన్ని కల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఇళ్లులేని పేద వారికి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు ఇప్పించడానికి ప్రభుత్వపై పోరాటం చేస్తామని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బుర్కుంట సతీష్ పార్టీ నాయకులు దిద్యాల శ్రీనివాస్ కూచిరెడ్డి శంకర్‌రెడ్డి కోనమోల శ్రీనివాస్ మంచెర్ల మోహన్‌రావు రాజశేఖర్ గౌడ్ లక్ష్మణ్ వెంకట్‌రెడ్డి చిన్న గండు అశోక్ రాజేందర్ ఆర్ఎస్ యాదగిరి గూడెపు అశోక్ నాగంగిరి సేగు అశోక్ కుమార్ చిటికెల రవి ఆంజనే యులు యాదవ్ రాఘవేందర్ రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ ఇండియా నిర్మించిన పాఠశాల భవనం ప్రారంభం



**శంషాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఊటుపల్లి (ఇందిరానగర్)లో దాదాపు 30లక్షల రూపాయల వ్యయంతో రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్మించిన పాఠశాల తరగతి గదులను సంస్థ డైరెక్టర్ గౌరవ్ గార్గ్ గురువారం స్థానిక కౌన్సిలర్ కొండ ప్రవీణ్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండ ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ వారు తమ వార్డులో అద్భుతమైన భవనాన్ని విద్యార్థుల కోసం నిర్మించడం ఎంతో సంతోషించదగిన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు నాగలక్ష్మి దొడ్డపనేని నిర్మల్ ఉప్పుగుండ్ల సునీల్‌కుమార్ మాధవరెడ్డి హర్షిత్ సేత్ చైతన్య చిన్నం తదితరులు పాల్గొన్నారు.

### మాడ్గులలో....



జాతీయ జెండను అవిష్కరిస్తున్న కిషన్‌రెడ్డి

**మాడ్గుల, ఆగస్టు 15, ప్రభాతవార్త** మాడ్గుల మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయంలలో జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంపై నాయబ్ తహశీల్దార్ రాజశేకర్‌రెడ్డి, మండల పరిషత్ కార్యా లయంపై ఎంపిడిఓ పద్మజ, మండలంలోని కొల్కులపల్లిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, గ్రామాపంచాయితీలలో కార్య దర్శులు, ఐయంఆర్ ఆగ్రో కంపనిలో నిర్వకులు ప్రసాద్‌రెడ్డి జాతీయ జెండను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ అనురా ధకిషన్‌రెడ్డి, మారంపల్లి సోమయ్య, సూదిని కొండల్‌రెడ్డి, సాయిరెడ్డి, జంగయ్య, వివిధ శాఖ అధికారులు పాల్గోన్నారు.

## రెప రెపలాడిన మువ్వన్నెల జెండా



కొందుర్గులో జాతీయజెండాను ఎగరేసిన అధికారులు నేతలు

### ఉత్తమ సేవలను గుర్తించి పోలీస్‌లకు ప్రశంస పత్రాల అందజేత

**కొడంగల్, ఆగస్టు15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్‌పి నారాయణరెడ్డి చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలను గుర్తించి కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్(సిఐ) శ్రీధర్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ శివరాములుగౌడ్‌కు ప్రశాంస పత్రాలను అందించారు. గత పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో ప్రముఖపాత్ర వహించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో అన్ని శాఖల సమన్వయంతో శ్రాంతంగా జరిగినందుకుగాను, ప్రధాన కేసులలో ప్రివెన్షన్ ఆఫ్ క్రైమ్, డిటెక్షన్ ఆఫ్ క్రైమ్ ప్రముఖపాత్ర పోషించి కొడంగల్ నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడడంలో ఉత్తమ సేవలను గుర్తించి ఈ ప్రశంస పత్రాలను బహుకరించడం జరిగింది. కొడంగల్‌లో ప్రజల సహకారంతో శాంతిభద్రతలను కాపాడి ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడి దొంగతనాలు జరగకుండా నేను సైతం సీసీ కెమెరాల నిర్వహణలో ప్రజల సహకారంతో కొడంగల్ పట్టణాన్ని పరిరక్షించి పై అధికారుల ప్రశంసలు పొందుతామని ఎస్ఎచ్ఓ జీవి సత్యనారాయణ తెలిపారు.



# పేదల భూములు పేదలకే దక్కాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కాంమ్రేడ్ జాన్ వెస్లీ

**తలకొండపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ భూములు గురించి రాత్రి సిపిఎం పార్టీ తలకొండపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ గుమ్మడి కురుమయ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ జాన్ వెస్లి హాజ రై మాట్లాడారు. ఈ ఖానాపూర్ గ్రామంలో పేదలకు దక్కాల్సినటువంటి ప్రభు త్వ భూమిని వందల ఎకరాల భూమి కలిగిన భూస్వాములు చట్టవిరుద్ధంగా పట్టాభూములుగా మార్చుకుని వాటిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకోవడం నేరమని తెలిపారు. ఈ గ్రామలో జరుగుతున్న భూపోరాటం చట్టబద్ధమైనది న్యాయమైనది ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వేనెంబర్ 16,18,20లోగల దాదాపు 24 ఎకరాల భూమని పేదలకు దక్షణమే పంచాలి అని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్ వెంకట్ రాములు మాట్లాడుతూ తెలంగాణ గడ్డమీద ఆ నాడు భూమికోసం పోరాటం జరిగిందని ఈనాడు కొత్త రూపంలో భూస్వామ్య వ్యవస్థ పనరావృతం అవుతుంది గుర్తు చేశారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కా మ్రేడ్ కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ ఖానాపూర్‌లో



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ అసైన్మెంట్ భూమిని రెవెన్యూ చట్టాలకు వ్యతిరేకంగా భూస్వాములకు అక్రమ పట్టా చేసిన అదికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు ఆమన గల్లు ఏరియా కన్వీనర్ కానుగుల వెంకటయ్య ఆమనగల్ మండల నాయకులు పిప్పిల్ల శివశంకర్ తలకొండపల్లి నాయకులు దుబ్బ చెన్నయ్య తొగలి పోచయ్య జల్లెళ్ల పెంటయ్య సిపిఎం పార్టీ నాయకులు కిషోర్ భూపోరాట కమిటీ అధ్యక్షుడు సుధాకర్ కార్యదర్శి వినోద్ పవబాలు మహిళా అధ్యక్షురాలు బాలమణి కార్యదర్శి నరసమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తాండూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తాండూరులో అట్టహాసంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వాడవాడలా మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. వివిద ప్రభుత్వ కార్యాలయాతో పాటు, పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, విద్యాసంస్థల కార్యాలయాల్లో, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, యువజన సంఘాలు, ఇతర ప్రవేటు సంస్థల కార్యాలయాల్లో, పలు స్వచ్ఛంద సంస్థలు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. తాండూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి, పార్టీ నేతలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నతో పాటు పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు, పాతతాండూరు అంబేద్కర్ పార్కులో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. అదేవిదంగా మున్సిపల్ ఆద్వర్యంలో పట్టణంలోని గాంధీచౌక్, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ తాంటికొండ స్వప్న పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అద్భుత ఘట్టాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. రూ. 25లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 100ఫీట్ల ఎత్తు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాండూరులో ఇంత భారీ జెండాను ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్, పాలకవర్గంతో పాటు కమిషనర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రీక విజయలక్ష్మి, టిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శోభారాణి, బిజెపి ఫ్లోర్‌లీడర్ అంతారం లలిత, టిజెఎస్ ఫ్లోర్‌లీడర్ సోమశేఖర్, కౌన్సిలర్లు రత్నమాల, పట్లోళ్ల నీరజ, అబ్దుల్ రజాక్, ప్రవీణ్‌గౌడ్, బోయ రవిరాజ్, వెంకన్న, ప్రబాకర్‌గౌడ్, సాహు శ్రీలత, బాతుల మమత, అశ్విని తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా తాండూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంతో పాటు తాండూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు, డిఎస్పి కార్యాలయం, స్థానిక పోలీస్‌స్టేషన్, జిల్లా ఆస్పత్రి తదితర కార్యాలయాలలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యలయ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల ఆధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సామూహిక జెండా కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిద పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మహానుభావుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి



క్యాంపు కార్యాలయంలో జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మహానుభావుల త్యాగ ఫలితంగానే నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సామూహిక స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య ఆతిథిగా ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని వివిద పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులు పట్టణంలోని ప్రధాన వీదుల గుండా ర్యాలీ నిర్వహిస్తు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంకు చేరుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేదికగా వివిద పాఠశాలల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహానుభావుల త్యాగఫలమే నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకొంటున్నామని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి దేశ చరిత్రను చాటి చెప్పిన మహనీయుల ఆశయాలను నిజం చేయాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో గత పదేళ్ల కాలంగా పాలకులు నీరు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజానికాన్ని, నిరుద్యోగులను మభ్యపెడుతూ మోసం చేశారని విమర్శించారు. గత పాలకులపై విసుగు చెందిన ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పట్టం కట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో తాండూరు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఆర్డిఓ శ్రీనివాస్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, డిఎసిఎస్ జిల్లా డైరెక్టర్ రవిగౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, కమిషనర్ విక్రంసింహారెడ్డి, తహసిల్దార్ తారానాయక్, విద్యాధికారి వెంకటయ్యగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిద పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశ భక్తిని అలవర్చుకోవాలి

### ఆర్బీఓఎల్ ఎండి సరళారెడ్డి

**తాండూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనం నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని తాండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి సతీమణి, ఆర్బీఓఎల్ ఎండి సరళారెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సరళారెడ్డి హజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎందరో మహన భావుల త్యాగ ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్దించిందని గుర్తుచేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు పాఠశాల దశ నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సరళారెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్‌కుమార్, డైరెక్టర్ సతీష్, పాటశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిల జోష్

**షాద్‌నగర్, ఆగస్టు 15, (ప్రభాతవార్త) :** భారతంలో కృష్ణార్జునుల నిస్వార్థ స్నేహం ధర్మాన్ని నిలబెట్టింది... మరి ఈ రాజకీయ భారతంలో ఈ అభినవ కృష్ణార్జున స్నేహం కూడా ఓ నిస్వార్థ పాలనను అందించే విధంగా ఉంటుంది. పంద్రాగస్టు వేడుకల్లో అందరి చూపు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలపై పడింది. గుండెల నిండా దేశభక్తి, చేతిలో మువ్వన్నెల జెండా సాక్షాత్కారమైతే... ఇక ఆ వేగాన్ని ఆపేదెవరు...? గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ ఇరువురు నేతలు దోస్తీ అంటూ చేతులు కలిపి చేతి గుర్తును గెలిపించిన దాఖలాలు మన క ళ్ల ముందు కదలాడు తూనే ఉన్నాయి. మరోసారి తమ దోస్తీకి సాటి లేదంటూ షాద్‌నగర్ పంద్రాగస్టు వేడకల్లో మువ్వన్నెల జెండా చేతపుని నడి వీధుల్లో రెండు బైకులపై జాతీయ పథకాన్ని ఆకాశానికి ఎత్తిన వేల కాంగ్రెస్ కార్యకర్తల జోరు చూడాలి... కార్యకర్తలు హుషారు నింపిన ఈ ఇద్దరు వీర్లపల్లి - చౌలపల్లి నేతుల ఎంతైనా ఈ రాజకీయ అభినవ కృష్ణార్జునులు హాట్సాఫ్.



మువ్వన్నెల జెండాతో బైకులపై వెలుతున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

### కందుకూరులో..



**కందుకూరు, అగస్టు 15, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో 78 వ స్వాతంత్ర దినోత్సవేడుకలను ఊరువాడ ప్రజలు ఘనంగా జరుపు కున్నారు. డివిజన్ కార్యాలయాలు మండల కార్యాలయాల వద్ద అధికారులు, గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయగీతాన్ని అలపించారు. ప్రభుత్వ, ప్రైవేటే పాఠశాలలు కళాశాలలవిద్యార్థులు పురవీదులలో జాతీయ గీతాలను అలపిస్తు ర్యాలీలు నిర్వహించి ప్రజలలో నూతన ఉత్సాహన్ని నింపారు. అనంతరం స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. డివిజన్ కార్యాలయం వద్ద అర్డీఓ సూరజ్‌కుమార్, తహసీల్దార్ కార్యాయలంవద్ద తహసీల్దార్ గోపాల్, ఎంపిడిఓ కార్యాయం వద్ద ఎంపిడిఓ సరిత, వ్యవసాయ కార్యాలయం వద్ద లావన్యవిద్యుత్ కార్యాలయం వద్ద ఎఇఇ రమేష్, అయా పార్టీల కార్యాలయాల వద్ద పార్టీల అధ్యక్షులు జాతీయ పతాకాలను ఎగుర వేయగా యువజన సంఘాల ప్రతినిదులు ప్రధానకూదలు యువజన సంఘాల భవనావద్ద మువ్వన్నెల జెండాలను ఎగువేశారు ఈ సందర్భంగా వక్తలు స్వాతంత్ర వేడుకల విశిష్టతను చాటిచెప్తాపరు. అమరుల త్యాగాలను కీర్తించారు. పలు పాఠశాలలోఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించారు. ఈ సందర్బంగా మండలంలో పనిచేసే అధికారులకు జిల్లా స్తాయిలో అవార్డులు అందాయి, మండల అభివృద్ధి అధికారిసరిత. ఎన్అర్ఇజిఎస్ లో పనిచేసే నర్సింగ్‌రావు లకు జిల్లా కలక్టర్ శశాంక, జిల్లా శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, శంకర్‌ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

### షాబాద్‌లో..



జెండా ఎగరవేస్తున్న పోలీస్ అధికారి

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గురువారం షాబాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాల యాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పోలీస్ స్టేషన్, రాజకీయ పార్టీ కార్యాలయాలు, ఆసుపత్రులు, యువజన సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర కార్యాలయాలపై జాతీయ జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆపర్ణ, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ ఆన్వర్, పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఏవో వెంకటేశం, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ నరేందర్, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో శంకర్‌రాథోడ్, మండలంలోని 41గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు జెండాలను ఎగరవేశారు. జెండా కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించాలి

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించాలని భజరంగ్‌దళ్ విభాగ్ కో కన్వీనర్ గూడెం రమేష్ అన్నారు. గురువారం షాబాద్‌లో శ్రీఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....బంగ్లాదేశ్‌లో హిందువులు, సిక్కులు, ఇతర మైనార్టీ మతపరమైన వారిపై దాడులను అరికట్టి వారికి భద్రత కల్పించాలన్నారు. హిందువుల భద్రత మానవ హక్కుల పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు నిరసనగా ఈనెల 17న షాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈర్యాలీ హిందూ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు కృష్ణయాదవ్, కిరణ్, శ్రీధర్‌రెడ్డి, నారాయణ, రాము, మహేందర్, సూర్యప్రకాష్, బాల్‌రాజ్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.



బహుమతులు పొందిన విద్యార్థులతో డిఈఓ రేణుకదేవి

### విద్యార్థులకు జిల్లా స్థాయిలో బహుమతుల అందజేత

**బొంరాస్‌పేట్, ఆగస్టు15, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో శాసనసభ స్పీకర్, కలెక్టర్ ప్రతీక్‌జైన్, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, డిఈఓ రేణుకదేవి చేతుల మీదుగా దుద్యాల్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతులను అందించడం జరిగిం దని ఉపాధ్యాయులు రవీందర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛత-పచ్చదనం చిత్రలేఖనం, స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకుల పాత్రపై నిర్వహించిన ఉపన్యాస పోటీలలో అస్మిత, సంగీత అనే విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతులను గెలుచు కోవడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యలయంలో విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు దక్కని గౌరవం

### జాతీయ జెండాను అవమానపర్చిన ప్రత్యేకాధికారి

**కొత్తూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** భారతదేశంలో జాతీయ జెండాకు చిన్న పిల్లవాడి నుండి ఇండియా ప్రెసిడెంట్, సుప్రీంకోర్టు జడ్జీ సైతం సెల్యూట్ చేసి గౌరవిస్తారు. అలాంటిది ఒక ప్రత్యేకాధికారి జెండాను ఎగరవేసి జెండాను సెల్యూట్ చేయకుండా అలాగే నిలవడంలో అంతర్యం ఏమిటో తెలియదు. కొత్తూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో పదవీకాలం ముగియడంతో స్పెషల్ అధికారిగా లీనా నియమితులయ్యారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకా ధికారి లీనా జాక్సన్ జెండాను ఎగరవేశారు. ప్రతి ఒక్కరు జెండాకు సెల్యూట్ చేస్తుండగా తను మాత్రం సెల్యూట్ చేయకుండా అలాగే నిలబడిపోయింది. అలా నిలవడానికి అంతర్యం ఏమిటో అమెకే తెలియాలి. సాధారణంగా మన దేశంలో రోడ్డుపైన గాని ఎక్కడైన జాతీయ గీతం వినబడితే చాలా లేచి నిలబడి గీతానికి గౌరవం ఇస్తాం. అలాంటిది ఒక ప్రత్యేకాధికారి మాత్రం జెండాను ఎగిరేసి మరి సెల్యూట్ చేయకపోవడం మరి విడ్డూరం. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.

## జెండా పండగ రోజు విషాదం..!

### విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

**తాండూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో జెండా పండగరోజు విషాదం నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో మున్సిపల్ ఆద్వర్యంలో విద్యుత్ దీపాలు అమరుస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఓ కార్మికుడు మృతి చెందాడు. ఇందుకు సంబందించి వివరాలు.. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ ఆద్వర్యంలో విద్యుత్ స్తంబాలకు విద్యుత్ అలంకరణ పనులు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం కూడా విద్యుత్ అలంకరణ పనులు కొనసాగాయి. హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్టర్ వహీద్ ఆద్వర్యంలో పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఇందిరాచౌక్ నుండి విలియమూన్ చౌరస్తావైపు సెంట్రల్ లైటింగ్ స్తంబాలకు విద్యుత్ అలంకరణ చేస్తుండగా ఫారుక్ అనే కార్మికుడు విద్యుత్ షాక్ తగిలి కుప్పకూలి కిందపడిపోయాడు. వెంటనే తోటి కార్మికులు, సిబ్బంది ఫారూఖ్‌ను పట్టణంలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. ఫారూక్‌ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమద్యంలో మృతి చెందాడు. ఈ సంఘటన తాండూరులో విషాదాన్ని నింపింది.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ నిరంజన్ రెడ్డి, అధికారులు

**ఆదిభట్ల ఆగస్టు15, ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఆదిభట్ల కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ టిపిసిసి సభ్యులు, నిరంజన్ రెడ్డి జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిభట్ల మున్సిపాలిటీలోని వివిధ సంఘాలు ఏర్పాటు చేశారు. అనంతరం మరి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ...అందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వాతంత్ర సమరయోధుల పారాటాన్ని గుర్తు చేశారు. వారి చేసిన పోరాటాలను వారు నడిపిన మంచి మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేసి ఘనంగా కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ కామన్ల యాదగిరి, కౌన్సిలర్ లావణ్య పాండురంగారెడ్డి, మౌనిక ఉదయపాల్ రెడ్డి, కోరికలమ్మ జంగయ్య, అర్చన రామ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, పల్లె గోపాల్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపెద్దలు, యువజన సంఘాలు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### పెద్దేముల్ మండలంలో ..



**పెద్దేముల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించారు. ఆయా పాఠశాలల విద్యార్థులచే గ్రామాలలో వీదుల గుండా ర్యాలీ నిర్వహిస్తు స్వాతంత్ర్య సమరవీరులను స్మరిస్తు ముందుకు సాగారు. ఈ సందర్భంగా పెద్దేముల్ ఎస్ఐ గిరి మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ప్రాణాలకు తెగించి పోరాటాలు చేసి దేశ స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకులను ప్రతిఒక్కరు స్మరించుకోవాలని ఆకాంక్షించారు. మంబాపూర్ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించినసాంస్కృతిక కార్యక్రమాలలో ఝాన్సి లక్ష్మిబాయిగా వేషదారణ వేసిన చిన్నారి మహన్వీ అందరిని అలరించింది.